GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 79 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 22-11-2024 | పేజీలు : 3

హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

స్వాగతం పలికిన సీఎం రేవంత్

టీ మీడియా, నవంబర్ 21 ,హైదరాబాద్ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం నేడు సాయంత్రం ఢిల్లీ నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క. మంత్రులు సీతక్క, సీఎస్, మేయర్ తదితరులు స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి హైదరాబాద్ నగరంలోనే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. కాగా ఇవాళ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే కోటీ దీపోత్సవం కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొంటారు. శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమానికి ఆమె చీఫ్ గెస్టుగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి 120 దేశాల నుంచి 15వందల మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

రేషన్ కార్డులు వారికి..

బిగ్ షాక్

- 5.8 కోట్ల తొలగింపు
- మోదీ సర్కార్ నిర్ణయం

టీ మీడియా, నవంబర్ 21, ఢిల్లీ : రేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. కోవిడ్ సమయం నుంచి ఇప్పటివరకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా ఉచితంగా రేషన్ అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ప్రకటన విడుదల చేసిందిరేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. కోవిడ్ సమయం నుంచి ఇప్పటివరకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా ఉచితంగా రేషన్ అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ప్రకటన విడుదల చేసింది. వన్ నేషన్.. వన్ రేషన్ అనే నినాదాన్ని తీసుకువచ్చిన మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా రేషన్ కార్డు కలిగిన పేదలు ఎక్కడైనా ఆహార ధాన్యాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.. రేషన్ కార్డులు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. కోవిడ్ సమయం నుంచి ఇప్పటివరకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా ఉచితంగా రేషన్ అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ప్రకటన విడుదల చేసింది. వన్ నేషన్.. వన్ రేషన్ అనే నినాదాన్ని తీసుకువచ్చిన మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా రేషన్ కార్డు కలిగిన పేదలు ఎక్కడైనా ఆహార ధాన్యాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే..అర్హులకే ఆహార ధాన్యాలు అందేలా పకడ్బంధీగా చర్యలు తీసుకుంటోంది.. దీనికోసం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) ను డిజిటలైజేషన్ చేసింది.. అంతేకాకుండా ఈపీఓఎస్ యంత్రాలను కూడా సమకూర్చింది.. ఈ క్రమంలోనే నకిలీ రేషన్ కార్డులను ఏరివేసింది.. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా వ్యవస్థలో నకిలీలను నివారించేందుకు చర్యలు చేపట్టింది.డిజిటైజేషన్ వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే దిశానిర్దేశం చేసినట్లయిందని కేంద్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. పీడీఎస్ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా.. ఆధార్ ధ్రువీకరణ, ఈకేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించనట్లు మోదీ ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది. లో ప్రభుత్వ డిజిటలైజేషన్ డ్రైవ్ ద్వారా భారీ సంఖ్యలో నకిలీ రేషన్ కార్డులను గుర్తించినట్లు తెలిపింది.డిజిటైజేషన్ వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే దిశానిర్దేశం చేసినట్లయిందని కేంద్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. పీడీఎస్ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా.. ఆధార్ ధ్రువీకరణ, ఈకేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించనట్లు మోదీ ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది. పి డి ఎస్ లో ప్రభుత్వ డిజిటలైజేషన్ డ్రైవ్ ద్వారా భారీ సంఖ్యలో నకిలీ రేషన్ కార్డులను గుర్తించినట్లు తెలిపింది.కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఇప్పటివరకు 20.4కోట్ల రేషన్ కార్డుల డిజిటలైజేషన్ పూర్తయ్యింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల రేషన్ దుకాణాలకు ఇ-పోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా.. బయోమెట్రిక్ ప్రమాణీకరణతో 98.7శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయినట్లు తెలిపింది.. అంతేకాకుండా.. ఈ కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియతో ఇప్పటివరకు 64శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలిపింది.కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఇప్పటివరకు 20.4కోట్ల రేషన్ కార్డుల డిజిటలైజేషన్ పూర్తయ్యింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల రేషన్ దుకాణాలకు ఇ-పోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా.. బయోమెట్రిక్ ప్రమాణీకరణతో 98.7శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయినట్లు తెలిపింది.. అంతేకాకుండా.. ఈ కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియతో ఇప్పటివరకు 64శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలిపింది.నకిలీ రేషన్ కార్డుల ఏరివేత, అదే విధంగా నాణ్యత లో ఏమాత్రం రాజీ లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.. ఆహార పదార్థాల సరఫరా విషయంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని తెలిపింది.. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌నూ రైల్వేలతో అనుసంధానించామని పేర్కొంది.. నకిలీ రేషన్ కార్డుల ఏరివేత, అదే విధంగా నాణ్యత లో ఏమాత్రం రాజీ లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.. ఆహార పదార్థాల సరఫరా విషయంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని తెలిపింది.. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌నూ రైల్వేలతో అనుసంధానించామని పేర్కొంది.

గౌతం అదానీపై అమెరికా కోర్టు అభియోగాలు

- రూ.2,200 కోట్లులంచాలు ఇవ్వజూపారని
- కేసులో ఏపి మాజీ ప్రభుత్వాధినేత
- రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి

టీ మీడియా ,నవంబర్ 21,న్యూఢిల్లీ : తన సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు గౌతం అదానీ సారధ్యంలోని అదానీ గ్రూప్ సంస్థల ఎగ్జిక్యూటివ్‌లు భారత్ లోని రాష్ట్రాల అధికారులకు ముడుపులు ఇవ్వ చూపారని ఆరోపణలు వచ్చాయి. గౌతం అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ సహా మరో ఏడుగురు అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లు వివిధ రాష్ట్రాల అధికారులకు సుమారు రూ.2,200 కోట్లు (265 మిలియన్ డాలర్లు) లంచాలు ఇవ్వజూపారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. వివిధ రాష్ట్రాల్లో గుర్తు తెలియని అధికారులకు ముడుపులు ఇవ్వజూపారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యంత ఖర్చుతో కూడుకున్న సౌర విద్యుత్ అంటగట్టేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రయత్నించారని యూఎస్‌లో దాఖలైన కేసు అభియోగాలు.20 ఏండ్లలో 200 కోట్ల డాలర్ల లాభాలు గడించాలని అదానీ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకున్నదని అభియోగాల సారాంశం. సోలార్ సెల్ అండ్ మాడ్యులర్ ప్లాంట్ల నుంచి స్థానికంగా తయారయ్యే 8,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రభుత్వాలను కోరింది అదానీ గ్రూప్. 2021లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 7000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంటే, ఒడిశా 500 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ రెండు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, ఛత్తీస్ గడ్ ప్రభుత్వాలతోనూ 2021 జూన్ నుంచి 2021 డిసెంబర్ మధ్య సౌర విద్యుత్ కొనుగోళ్లకు ఒప్పందాలు కుదిరాయి. అలాగే ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న అజూర్ పవర్ మీద అభియోగాలు నమోదయ్యాయి. అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ వేర్వేరుగా కేసులు నమోదు చేశాయి.

కేసులో ఏపి మాజీ ప్రభుత్వాధినేత

అమెరికా వెలికితీసిన రూ.265 మిలియన్ డాలర్ల లంచం కేసు పరిధిలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా కంపెనీల విద్యుత్ పంపిణీ ఒప్పందాలు (పిఎస్ఎలు) జరిగినట్లు తేలింది. 2020-24 మధ్య అప్పటి ప్రభుత్వ అధినేత లేదా ఉన్నతాధికారులకు లంచాలు ఇచ్చినట్లు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యుఎస్ఎస్ఇసి) పేర్కొంది. విద్యుత్ ఒప్పందాలన్నీ ఏపి ప్రభుత్వ అధినేత కనుసన్నల్లోనే జరిగినట్లు తేలింది.అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీ సహా ఏడుగురిపై లంచం, మోసం కేసు నమోదైంది. వివిధ రాష్ట్రాలకు 12 గిగావాట్ల సోలార్ విద్యుత్‌ను విక్రయించడానికి అదానీ గ్రీన్ ఎనర్జీ, అమెరికా సంస్థల మధ్య ఒప్పందానికి సంబంధించి కేసు. అమెరికాలో గ్రీన్ బాండ్ ప్రారంభం సమయంలో ఈ ఆరోపణలు వచ్చాయి. అదానీ అనుబంధ సంస్థ చివరికి ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది

. రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి.

అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది.సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఆల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది.బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.

మలి విడత నామినేటెడ్ పదవుల పందారం

-20 రోజుల్లో నామినేటెడ్ భర్తీ



టీ మీడియా ,నవంబర్ 21,హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో రాబోవు 20 రోజుల్లో నామినేటెడ్ పదవుల భర్తీ పీసీసీ కార్యవర్గం కూర్పు పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. బుధవారం(నవంబర్ 20) రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి వచ్చే డిసెంబర్ 7వ తేదీకి ఏడాది పూర్తవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వార్షిక విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల వారీగా విజయోత్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారిగా కూడా నిర్వహించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో పలు అంశాలు నాయకుల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మన్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం.మహారాష్ట్ర జార?ండ్ రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి అందుబాటులో ఉన్న నాయకులతో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా దాదాపు రెండు గంటలపాటు ఈ సమావేశం కొనసాగినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలో జరుగుతున్న కుల గణన అంశం, వార్షిక విజయోత్సవాలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు నియామకము తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.ఉమ్మడి వరంగల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిన్న మొన్న రెండు రోజులు కొనసాగిన వార్షిక విజయోత్సవాలు, స్థితిగతులపై చర్చించారు. జన సమీకరణ, సమావేశ నిర్వహణపై, ప్రజల్లో వస్తున్న స్పందన తదితరాంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలతో పాటు నియోజకవర్గాల వారిగా ఈ సమావేశాలు నిర్వహించే విషయమై చర్చకు వచ్చినట్లు సమాచారం.ఇప్పటికే మొదటి దశలో 36 మందికి నామినేటెడ్ ఛైర్మన్ పదవులు భర్తీ చేయడంతో పాటు అనేక మార్కెట్ యార్డ్ కమిటీలు. దేవాదాయ శాఖ ట్రస్ట్ బోర్డు కమిటీలు. గ్రంథాలయ ఛైర్మన్లు, వివిధ రకాల కమిషన్లు ఏర్పాటు చేసినప్పటికీ, మరిన్ని పదవులు పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమయత్నం అవుతోంది. ఇప్పటికి భర్తీ చేసిన 36 పదవులకు మరో 15 కార్పొరేషన్లు పెద్దవి భర్తీ చేయాల్సి ఉంది. మిగిలిన వాళ్లకు వివిధ కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా, కమిషన్లలో సభ్యులుగా నియమించి పార్టీ కార్యకర్తల్లో సంతృప్తి పరచాలని చూస్తోంది. అదేవిధంగా పిసిసి కార్యవర్గం రూపకల్పనపై కూడా చర్చించినట్లు విశ్వసినీవర్గాలుచెబుతున్నాయి.మరోసారి గురువారం(నవంబర్ 21) మధ్యాహ్నం పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో అనేక అంశాలు చర్చకు వచ్చాయి. అదేవిధంగా నియోజకవర్గాలలో జరుగుతున్న కులగణన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తదితర వాటిపై కూడా చర్చించారు. నియోజకవర్గాల వారీగా వార్షిక విజయోత్సవాలను నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ వ్యాధికి సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి

-రాహుల్ గాంధీ డిమాండ్

టీ మీడియా ,నవంబర్ 21,న్యూఢిల్లీ : గౌతమ్ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని, సెబీ చైర్‌పర్సన్ మాధబిపురి బచ్‌పై విచారణ జరిపించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. బిలియనీర్ పారిశ్రామికవేత్త అదానీపై లంచం, మోసానికి పాల్పడినట్లు న్యూయార్క్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అదానీ భారతీయ, అమెరికన్ చట్టాలను ఉల్లంఘించినట్లు అమెరికాలో ఇప్పుడు స్పష్టంగా నిర్ధారణైందని అన్నారు. ప్రధాని మోడీ 'ఏక్‌హైతో సేఫ్‌హై' నినాదంపై స్పందిస్తూ.. భారత్‌లో ప్రధాని మోడీ, అదానీ కలిసున్నంతవరకు సురక్షితంగా ఉంటారని ఎద్దేవా చేశారు. అదానీని వెంటనే అరెస్ట్ చేసి, విచారణ చేపట్టాలని, ఆయన రక్షకులు, సెబీ చైర్‌పర్సన్ మాధబి బచ్‌ను ఆ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.సోమవారం నుండి ప్రారంభంకానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతానని అన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు ప్రతిపక్షాలు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం అదానీని రక్షిస్తున్నందున భారత్‌లో అదానీని అరెస్ట్ చేయడం లేదా విచారణ చేపట్టడం లేదని నేను హామీ ఇవ్వగలనని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంది అన్న అంశంతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లోనూ విచారణ జరగాలని అన్నారు.

అవి నిరాధార ఆరోపణలు..

-లీగల్ చర్యలకు సిద్ధమైన అదానీ గ్రూపు



టీ మీడియా, నవంబర్ 21 ,న్యూఢిల్లీ: అదానీ గ్రూపుపై అమెరికా న్యాయశాఖ చేసిన ఆరోపణలను ఆ కంపెనీ కొట్టిపారేసింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని ఆ కంపెనీ పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ఇవాళ అదానీ సంస్థ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన డైరెక్టర్లు.. అమెరికా పెట్టుబడీదారులకు ముడుపులు ఇచ్చే ప్రయత్నం చేసినట్లు అమెరికా కోర్టు పేర్కొన్నది. ఆ కేసులో గౌతం అదానీతో పాటు మరో ఏడుగురికి అరెస్టు వారెంట్ జారీ చేసింది.అమెరికా న్యాయశాఖ ప్రకారం.. నేరాభియోగాలు కేవలం ఆరోపణలు మాత్రమే అని, దోషులుగా తేలే వరకు డిఫెండెంట్లను అమాయకులుగా భావించాలని కోర్టు చెప్పినట్లు ఆ స్టేట్మెంట్‌లో తెలిపారు. అమెరికా న్యాయశాఖ ఇచ్చిన తీర్పుపై లీగల్ చర్యలు తీసుకోనున్నట్లు అదానీ సంస్థ వెల్లడించింది.అత్యున్నత స్థాయి పరిపాలన, పారదర్శకతకు కట్టుబడి అదానీ గ్రూపు పనిచేస్తుందన్నారు. తమ సంస్థ చట్టానికి లోబడి పనిచేస్తుందని వాటాదారులకు, భాగస్వామ్యులకు, ఉద్యోగులకు చెబుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కిడ్నాపర్ల ముఠా అరెస్ట్

టీ మీడియా, నవంబర్ 21 ,రామకుప్పం: కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పంలో కిడ్నాపర్ల ముఠాను గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 14న మండలంలోని గోవిందపల్లి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని ఐటీ శాఖ పేరుతో కిడ్నాప్ చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ కేసులో ప్రధాన నిందితులు ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల చెంత మూడు వాహనాలు సీజ్ చేశారు. రైస్ పుల్లింగ్ వ్యవహారంతో పాటు ఆర్థిక లావాదేవీలే కిడ్నాప్ కు కారణమని తెలిసింది. కిడ్నాపర్ల పూర్తి వివరాలను పోలీసులు వెల్లడి చేయాల్సి ఉంది

పీఏసీ చైర్మన్ పదవిపై తొలగిన ఉత్కంఠ.

-మరోసారి ప్రతిపక్ష వైసీపీ షాక్

టీ మీడియా, నవంబర్ 21 ,అమరావతి:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పీఏసీ చైర్మన్ ఎంపిక సైతం వైసీపీకి కలిసివచ్చినట్లు కనిపించడం లేదు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం చతికిల పడాల్సి వచ్చింది. దీంతో కేవలం 11 అంటే 11 సీట్లకు మాత్రమే వైసీపీ పరిమితం కావలసి వచ్చింది. దీంతో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో శాసనసభలో కనీసం ప్రతిపక్ష హోదా లేదన్న విమర్శలను మూటకట్టుకుంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే ప్రతిపక్ష హోదా ఉండాలి అంటే కనీసమైన సభ్యుల సంఖ్య ఉండాలన్న నిబంధనలు చెబుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోర్టును సైతం ఆశ్రయించింది. అయితే అనూహ్యంగా సభలో కీలకమైన బాధ్యతలు చేపట్టే పీఏసీ చైర్మన్ పదవి ప్రధాన ప్రతిపక్షానికి ఇవ్వవలసి ఉంటుందని వైసీపీ పట్టుపడుతోంది. ప్రధాన ప్రతిపక్షం పదవి కట్టుబెట్టాలన్న నిబంధనలు చెబుతున్న నేపథ్యంలో ప్రస్తుతం శాసనసభలో ప్రధాన ప్రతిపక్షం హోదా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కేలా లేదనిపిస్తోంది. ఋ నేపథ్యంలో ఎవరు ఆ బాధ్యతను చేపడుతారని ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే వైసీపీకి తగిన సంఖ్యాబలం లేకపోవడంతో జనసేనకు ఛాన్స్ దక్కేలా కనిపిస్తోంది. జనసేన నుంచి పులపర్తి ఆంజనేయులు పేరును ఆపార్ట అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించినట్లు సమాచారం. దీంతో పీఏసీ చైర్మన్ పదవిపై ఉత్కంఠ తొలిగింది.పీఏసీ చైర్మన్‌గా మొదట పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చంద్రశేఖర్లతో కలిసి నామినేషన్లు దాఖలు చేయగా చివరి నిమిషంలో 20 మంది సభ్యులు ఉంటేనే పీఏసీ చైర్మన్‌గా నియమిస్తారని పీఏసీ సభ్యులుగా ఎంపిక కావాలన్నా, చైర్మన్‌గా ఎంపిక కావాలన్నా 20 మంది సభ్యుల మద్దతు కావాలని నిబంధనలు చెబుతున్నాయి. ఈ అంశాన్ని తెరపైకి తెచ్చింది అధికార కూటమి.దీంతో అవసరమైన 20 మంది సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో లేని నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏసీ ఎన్నికయ్యే అవకాశం లేదని చర్చ నడుస్తోంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం నుంచి 12 నామినేషన్లు దాఖలు కాగా పీఏసీలో మొత్తం 12 మంది సభ్యులు అందులో 9 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. అయితే మొత్తం అన్ని సభ్యులకు కూటమి ప్రభుత్వమే నామినేషన్ దాఖలు చేసింది.పీఏసీ చైర్మన్‌గా 2014 %-% 2019 మధ్య బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, 2019 %-% 2024 మధ్య పయ్యావుల కేశవ్ బాధ్యతలను నిర్వర్తించగా, తాజాగా 2024 %-% 2029 మధ్య ప్రతిపక్ష హోదా లేని పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉండటంతో ఆ బాధ్యతలను కూటమి ప్రభుత్వంలోని కీలక నేతకు కట్టబెట్టే అవకాశం ఉంది. ప్రధాన ప్రతిపక్ష హోదా లేకపోవడం సభలో సంఖ్యాబలం లేని కారణంగా ప్రతిపక్ష హోదా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేన నేపథ్యంలో పీఏసీ చైర్మన్ నియామకం కూడా దక్కదన్న చర్చ నడుస్తోంది. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం తమకు 40 శాతం ఓట్ షేర్ ఉందని శాసనసభలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండే ఉంటాయి. కాబట్టి ఆదిశగా నిర్ణయం తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేస్తుంది. కాగా, అధికారం కోల్పోయిన వైసీపీకి తాజా ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు పెద్ద దెబ్బ తగిలితే, ఇప్పుడు కీలకమైన పీఏసీ చైర్మన్ పదవి సైతం చేజారినట్లు కనిపిస్తోంది.

కొనుగోలుకేంద్రాలని ప్రారంభించిన ఎమ్మెల్యే

టీ మీడియా, నవంబర్ 21 ,ఆత్మకూరు: ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి, వీరాఘవపురం రేచింతల గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, మండల ముఖ్య నాయకులు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ, వరి సన్న రకాలకు 500/- రూపాయలు బోనస్ కూడా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే క్రిష్ణ మండలంలోని రైతు పర్వత్ రెడ్డి గారికి బోనస్ డబ్బులు 1,48,200/- రూపాయలు వారో ఖాతాలో జమ అయ్యిందని గుర్తు చేశారు. కొందరు బోనస్ విషయంలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు ఇలాంటి మాటలు నమ్మవద్దని అన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : సామాజిక కార్యకర్త నగనమోని.మన్నెం ఆధ్వర్యములో రాజీవ్ చౌక్ వద్ద ప్రేమ్ టైలర్ షాపు నందు ఘనంగా జరిగాయి. ఇట్టి సమావేశములో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ మత్సకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు తెలుగు జాతికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములోని మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారిని బి.సి.డి గ్రూప్ నుండీ బి.సి.ఏ జాబితాలోకి చేర్చాలని అదేవిధంగా వారి వాట ప్రకారం చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ (తెలుగు) సోదరులు సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.నాగనమోని.మన్నెం చిరు వృత్తి చేస్తూ పేదరికంలో ఉన్న సుదీర్ఘ కాలము నుండి సమాజ సేవలో ఉన్నారని సమాజములో ఉన్న రుగ్మతల,మూఢ నమ్మకాల పట్ల ప్రజలలో అవగాహన పరుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అదేవిధంగా రోడ్ ప్రమాదాలు నివారించడానికి సొంత ఖర్చులతో హెల్మెట్లు పంచి ఆదర్శంగా నిలుస్తూ ఇతరులకు స్ఫూర్తి కలిగిస్తున్నందుకు మన్నెంను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట.బాలరాజు, రాయినిపేట.శ్రీను, నాగరాజు , కురుమయ్య, లక్ష్మయ్య, కొండన్నా, బాలెమియ్య నారాయణరెడ్డి తదితరులు పోల్గొన్నారు.

అభిమానానికి అవధుల్లేవు

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : తమ కుటుంబానికి ఆదెర్వైన ఆటోపై తనకు ధైర్యాన్నిచ్చే నాయకుడి ఫోటోను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగడం చూపర్లను ఆకట్టుకుంటుంది.వనపర్తి నియోజకవర్గం పెబ్బేర్ మండలానికి చెందిన మోహన్ అనే యువకుడు ఆటో నడుపుకుంటూ హైదరాబాదులో ఉంటున్నాడు. గురువారం యూసఫ్ గూడాలో వెళ్లే క్రమంలో ఆటోపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫోటో కనిపించడంతో కొందరు యువకులు ఆ దృశ్యాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దాంతో ఆ యువకుడికి తన నియోజకవర్గ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానానికి నెటిజన్లు ఫిదా అయ్యి ఆ యువకుడిని అభినందించారు.

రహదారి మరమ్మతు పనులను -పరిశీలించినమున్సిపల్ చైర్ పర్సన్

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఐ.డి ప్రభుత్వ పాఠశాల కళాశాల పూర్వ విద్యార్థుల అల్యూమిని సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం. ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జూపల్లి కృష్ణారావు ఆదేశాను సారం పట్టణ కేంద్రంలో పెబ్బేరు వెళ్ళే రహదారి మరమ్మతు పనులు ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో నూతన మొక్కల ప్లాంటేషన్ ఏర్పాట్లను అధికారులతో కలిసి నేడు పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మేకల రమ్య నాగరాజు , వైస్ చైర్ పర్సన్ మైముద బేగం, ఖాదర్ పాషా , కౌన్సిలర్లు మేకల శిరీష కిరణ్ యాదవ్ , షేక్ రహీమ్ పాషా, కాంగ్రెస్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ , బోరెల్లి మహేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో కొల్లాపూర్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : ఉప్పరిపల్లి (ఘనపూర్)గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గంగనమోని. కృష్ణయ్య నూతన గృహప్రవేశం వేడుకలకు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఉప్పరిపల్లి 3వ వార్డ్ మెంబర్ వరదారెడ్డి ఇటీవల మరణించారు. వారి దశదిన ఖర్మ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట కృష్ణ నాయక్, సామ్య నాయక్,రాళ్ళ.కృష్ణయ్య,బాల్ రెడ్డి,మన్నెం గౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా, నవంబర్ 21, మక్తల్:నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కలుషిత ఆహారం ఘటనలో మహబూబ్నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న చిన్నారులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లు పరామర్శించారు. సందర్భంగా చిన్నారులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటామని, ఇది ముమ్మాటికి ప్రభుత్వం నిర్లక్ష్యమేనని, ఇట్టి విషయమై ప్రభుత్వంతో పోరాటం చేస్తామని తెలిపారు.

పాలన తక్కువ మాటలు ఎక్కువ

-జిల్లా బీజేపీ అధ్యక్షులు డి. నారాయణ

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : తెలంగాణ ముఖ్యమంత్రిది పాలన తక్కువ మాటలు ఎక్కువ , తెలంగాణ ద్రోహి పార్టీలు మరి సీఎం అయినా రేవంత్ రెడ్డి , రాక్షస పాలన కొనసాగిస్తున్న సీఎం, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. బూటకపు మాటలతో అధికారాన్ని చేజేక్కించుకున్న రేవంత్ రెడ్డి, బిజెపి వల్ల జెడ్పీటీసీగా గెలిచిన నువ్వా బీజేపీ నాయకుల గురించి మాట్లాడేది . హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూల్చావు. భరతదేశ ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను విమర్శిస్తేకేసీఆర్ కు పట్టిన గతే సీఎం రేవంత్ రెడ్డికిపడుతుందని జిల్లా బీజేపీ అధ్యక్షులుడి. నారాయణ అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికై 13 లక్షల కోట్లు నిధుల లెక్కలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని రేవంత్ రెడ్డి 6 గ్యరెంటీలు అమలు చేయలేక అవాకులు చవాకులు పేలు తున్నారని ఇచ్చిన వాగ్దానాలు నిలుపు కోకపోతే కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా కర్ర కాల్చి వాత పెట్టాలి రాష్ట్ర ప్రజలు నిర్ణయించు కున్నారని స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఏడాది కాలమైన మంత్రివర్గాన్ని విస్తరణ చేయలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ గురించి నరేంద్ర మోడీ గురించి విమర్శిస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు .పాత్రికేయ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కర రామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వికలాంగురాలికి రావుల చేయూత

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి మాజీ పార్లమెంట్ సభ్యులు వనపర్తి మాజీ ఎమ్మెల్యేరావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయంతో గురువారం కుట్టు మిషన్ ను అందజేశారు. వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు, అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు. తన పెన్షన్ డబ్బులలో నెలకు వేయి రూపాయలు ఇస్తామని కుట్టుమిషను ఇప్పించమని స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడిని అడిగింది. ఆ పాత్రికేయుడు నీ డబ్బులు ఏమొద్దులే అమ్మ అని ,ఇట్టి విషయం తెరాస యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకొచ్చారు.తను మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలం లో ఆదుకునేవారే నిజమైన నాయకులు అంటూ రావుల చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి లు కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి, రామకృష్ణ, గోఖారి, రవిగౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : సామాజిక కార్యకర్త నగనమోని.మన్నెం ఆధ్వర్యములో రాజీవ్ చౌక్ వద్ద ప్రేమ్ టైలర్ షాపు నందు ఘనంగా జరిగాయి. ఇట్టి సమావేశములో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ మత్సకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు తెలుగు జాతికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములోని మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారిని బి.సి.డి గ్రూప్ నుండీ బి.సి.ఏ జాబితాలోకి చేర్చాలని అదేవిధంగా వారి వాట ప్రకారం చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ (తెలుగు) సోదరులు సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.నాగనమోని.మన్నెం చిరు వృత్తి చేస్తూ పేదరికంలో ఉన్న సుదీర్ఘ కాలము నుండి సమాజ సేవలో ఉన్నారని సమాజములో ఉన్న రుగ్మతల,మూఢ నమ్మకాల పట్ల ప్రజలలో అవగాహన పరుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అదేవిధంగా రోడ్ ప్రమాదాలు నివారించడానికి సొంత ఖర్చులతో హెల్మెట్లు పంచి ఆదర్శంగా నిలుస్తూ ఇతరులకు స్ఫూర్తి కలిగిస్తున్నందుకు మన్నెంను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట.బాలరాజు, రాయినిపేట.శ్రీను, నాగరాజు , కురుమయ్య, లక్ష్మయ్య, కొండన్నా, బాలెమియ్య నారాయణరెడ్డి తదితరులు పోల్గొన్నారు.

దివ్యంగు లు సవ్యాంగులు కు స్ఫూర్తి

ఎజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా దివ్యాన్గుల పట్టుదల కృషిని చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాములో దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ ఫూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలక్టర్ ట్రై సైకిల్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సవ్యాన్గులు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.సంక్షేమ శాఖ ద్వారా పార ఒలింపిక్ మాదిరి జిల్లాలో దివ్యాన్గులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

ప్రపంచ మత్స్యకార దినోత్సవం

-జెండాను ఆవిష్కరించినఎమ్మెల్యే

టీ మీడియా ,నవంబర్ 21 ,ఆత్మకూరు: ఆత్మకూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ముదిరాజ్ లను బీసీ-డి నుండి బీసీ-ఏ కు మార్చాలని ప్రభుత్వానికి తెలియజేశమని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉందని తెలిపారు. త్వరలోనే ముదిరాజ్ లకు మంచిరోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ముదిరాజ్ సోదరులు అశోక్, గణేష్ అశ్విన్ కుమార్ వాకిటి రవి లు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్న మత్స్య కారులు వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సొసైటీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు చేసుకున్న మత్స్యకారులు ఈ కార్యక్రమంలో మత్స్యకార పెద్దలు వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పుట్టపాకల మహేష్, బొలెమునే లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, కాగితాల లక్ష్మీనారాయణ, కంచ రవి , నందిమల్ల చంద్రమౌళి ,బోలెమౌని కృష్ణయ్య, ఉండే కోటి లక్ష్మయ్య, నందిమల్ల రమేష్ , ఎర్ర మన్యం, గోకం రాఘవేంద్ర కుల పెద్దలు మాట్లాడుతూ అత్యంత పురాతన చరిత్ర కలిగిన వంశం మత్స్యకారుల వంశం అని మహాభారతం లోని పాండవుల చరిత్రే మత్స్యకారుల చరిత్ర అని మత్స్య కారులందరూ యూనిటీగా ఉండాలి అని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సంఘం సభ్యులు , కుల పెద్దలు యువకులు పాల్గొన్నారు

ప్రపంచ మత్స్యకార దినోత్సవం

-జెండాను ఆవిష్కరించినఎమ్మెల్యే

టీ మీడియా ,నవంబర్ 21 ,ఆత్మకూరు: ఆత్మకూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ముదిరాజ్ లను బీసీ-డి నుండి బీసీ-ఏ కు మార్చాలని ప్రభుత్వానికి తెలియజేశమని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉందని తెలిపారు. త్వరలోనే ముదిరాజ్ లకు మంచిరోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ముదిరాజ్ సోదరులు అశోక్, గణేష్ అశ్విన్ కుమార్ వాకిటి రవి లు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్న మత్స్య కారులు వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సొసైటీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు చేసుకున్న మత్స్యకారులు ఈ కార్యక్రమంలో మత్స్యకార పెద్దలు వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పుట్టపాకల మహేష్, బొలెమునే లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, కాగితాల లక్ష్మీనారాయణ, కంచ రవి , నందిమల్ల చంద్రమౌళి ,బోలెమౌని కృష్ణయ్య, ఉండే కోటి లక్ష్మయ్య, నందిమల్ల రమేష్ , ఎర్ర మన్యం, గోకం రాఘవేంద్ర కుల పెద్దలు మాట్లాడుతూ అత్యంత పురాతన చరిత్ర కలిగిన వంశం మత్స్యకారుల వంశం అని మహాభారతం లోని పాండవుల చరిత్రే మత్స్యకారుల చరిత్ర అని మత్స్య కారులందరూ యూనిటీగా ఉండాలి అని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సంఘం సభ్యులు , కుల పెద్దలు యువకులు పాల్గొన్నారు

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం వనపర్తి మండల పరిధిలోనీ అంకుర్, ఘనపూర్ పరిధిలోని షాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

సైన్స్ ఉత్తీర్ణత విద్యార్థులకు బహుమతుల అందజేత

టీ మీడియా ,నవంబర్ 21,చిన్నంబావి:చిన్నంబావి మండలం లోని పాఠశాలల్లో నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక 2024-25 సంవత్సరం సైన్స్ సంబరాలలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో పాఠశాల స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులను ఈ రోజు ఉదయం పది గంటలకి వివేకానంద పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పరీక్ష నీ, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సీఎచ్ వెంకటేష్, సమక్షంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నంబావి మండల పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య, హాజరు కావడం జరిగింది. మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో ప్రథమ స్థానంలో విజయం సాధించిన వివేకానంద పాఠశాల,ద్వితీయ స్థానంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల పెద్ద దగడ, తృతీయ స్థానంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చిన్నంబావి, నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసి సర్టిఫికెట్ల ను అందజేయడం జరిగింది. ఈ చెకుముకి పరీక్ష కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు రాజు కుమార్, సభ్యులు, సెక్రెటరీ, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

సైన్స్ పై పట్టు కలిగే విధంగా ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : సైన్స్ అంటే నిజం – గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం సైన్స్ పై పట్టు కలిగే విధంగా ప్రోత్సాహం – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి .గ్రామీణ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్ లేకపోవడం వల్ల సైన్స్ సబ్జెక్ట్ లో వెనుకబడి పోతుంటారని అందువల్ల వారిలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సూర్య చంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని 12వ ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ సైన్స్ అంటే నిజం అని ఇది జీవితంలో చాలా ముఖ్యమైనదని అన్నారు. చాల సంవత్సరాల ముందు నుంచే విద్యా పరంగా వనపర్తి ముందు ఉంటుందని, పాలిటెక్నిక్ కళాశాల, పి.జి కళాశాల తదితర కళాశాలలు ఇక్కడ ఉన్నాయని ఇలాంటి ప్రాంతంలో వైజ్ఞానిక పరంగా కూడా ముందు ఉంచాడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆకర్షితులను చేయడానికి జిల్లా యంత్రాంగం నుండి అన్ని పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో సైతం వైజ్ఞానిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించబడిందని గుర్తు చేశారు.

విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ వంటి గొప్ప కళాశాలల్లో సీట్లు సంపాదించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ నేటి నుంచి 3 రోజుల పాటు సైన్స్ ఫెయిర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ 12 వ ఇన్స్పిరేషన్ అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జూనియర్ స్థాయిలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనే ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని డిసెంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలకు పంపడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఇన్స్పిరేషన్ అవార్డుల్లో మొదటిస్థానం పొందిన వారికి స్కాలర్ షిప్ సైతం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

ప్రపంచం ఇంత వేగంగా అభివృద్ధి సాధించడానికి కారణం విజ్ఞాన శాస్త్రం అభివృద్ధే అని , వనపర్తి జిల్లాలోని విద్యార్థులను విజ్ఞాన శాస్త్ర పరంగా అభివృద్ధి సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు బాగా నేర్పించి ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. వనపర్తి జిల్లాకు ఉన్న విద్యాపర్తి జిల్లా పేరును మరింత బలోపేతం చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదు

-శ్రీశైలం ఈవో ఆజాద్

టీ మీడియా, నవంబర్ 21 ,శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే యాత్రికులకు సేవలందించేందుకు ఉండే దేవస్థానం అధికారులు సిబ్బంది విధులు నిర్వహించడంలో అలసత్వం చూపిస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతవారినైనా ఉపేక్షించేది లేదంటూ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. గురువారం ఆలయ పరిపాలనా విభాగాలతోపాటు పలు కీలక ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీంచి పలు సూచనలు చేశారు.అదే విధంగా భక్తులకు అందించే వైద్యసేవలను తెలుసుకుని దేవస్థానం ఆసుపత్రిని తనిఖీ చేసి మందుల పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర వైద్యసేవలతోపాటు ఆధునిక వైద్యపరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా అన్నదానం, టిక్కెట్ కౌంటర్స్, లడ్డూ తయారీ, విక్రయాలు, డొనేషన్లు, ఆర్జిత సేవా టిక్కెట్లు, అకామిడేషన్, పెట్రోల్ బంక్స్, టీవీ ఛానల్ నిర్వహణలో లొపాలు లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈవో వెంట ఈఈ నర్సింహారెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, శ్రీశైలప్రభ సంపాదకులు అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నూతన గృహ ప్రవేశం లో మార్కెట్వైస్ చైర్మన్

టీ మీడియా, నవంబర్ 21, వనపర్తి బ్యూరో : శ్రీ రంగాపూర్ మండలానికి చెందిన వెంకటేశ్ గౌడ్ విలేఖరి నూతన గృహ ప్రవేశంలో పాల్గొని వెంకటేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి , పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమలాపూర్ అశోక్ రెడ్డి,జానంపేట మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటు కాలుష్యం...ఇటు పొగమంచు

-బాబోయ్.. ఎముకలు కొరికే చలి

టీ మీడియా, నవంబర్ 21,హైదరాబాద్ :అటు కాలుష్యం.. ఇటు పొగమంచుతో ఢిల్లీ బాటలో పయనిస్తోంది హైదరా బాద్. కాలుష్యంతో భాగ్యనగరం లో గాలి నాణ్యత తగ్గిపోతోంది. నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 200మార్క్‌ని దాటేసింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 3 రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పొగమంచు, కాలుష్యంతో హైదరాబాద్‌పై స్మాగ్ పడగ విప్పింది. కాలుష్యానికి పొగమంచు తోడైతే స్మాగ్ ఏర్పడుతుందని.. స్మాగ్‌లో నైట్రోజన్ డయాక్సైడ్ లాంటి హానికర రసాయనాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రాబోయే పదేళ్లలో గ్యాస్ ఛాంబర్‌లా హైదరాబాద్ మారుతుందని అంటున్నారు.వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. చలి వల్ల పెరుగుతున్న పొగమంచుకి ఇది తోడై, నగరంలో స్మాగ్ ఏర్పడుతోంది. దీనివల్ల వైరల్ డిసీజెస్, బ్యాక్టీరియల్ ఇనెఫెక్షన్స్ ఫాస్ట్‌గా వ్యాపిస్తాయని, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువయ్యే ప్రమాదం ఉందంటున్నారు ఓయూ ప్రొఫెసర్ శ్రీ నగేష్. అస్తమా పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఎక్కడెక్కడ ఎంతెంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయో చూద్దాం.

కనిష్ఠ ఉష్ణోగ్రతలు..

హైదరాబాద్ – 15.7 డిగ్రీలు రామగుండం – 14.5 డిగ్రీలు ఆదిలాబాద్ – 12.7 డిగ్రీలు హన్మకొండ – 14.5 డిగ్రీలు మెదక్ – 12.0 డిగ్రీలుతెలంగాణవ్యాప్తంగా ఈ సీజన్‌లో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఐదారు జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటున్నారు. ఈ వాతావరణం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని, రాత్రి పూట అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలంటున్నారు డాక్టర్లు. ఇన్హేక్షన్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున కంప్లస్‌రీగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. అటు చలి, ఇటు కాలుష్యం ఇప్పుడు ఈ రెండు కలిసి హైదరాబాద్‌ని భయపెడుతున్నాయి. నగరవాసులు పారాహుషార్ అంటున్నారు అధికారులు.

29న దీక్షా దివస్ కేటీఆర్ పిలుపు

టీ మీడియా, నవంబర్ 21, హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షాదివాస్ ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో రాష్ట్ర ప్రజలకు ఇది అత్యంత కీలక ఘట్టంగా నిలుస్తుందని అన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు.ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందని పేర్కొన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజలు చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. ఈ నెల 29న కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్‌లో కేటీఆర్ పాల్గొననున్నారు.

ఇండియాలో లంచం ఇస్తే, యూఎస్‌లో కేసేంటి..?

-ఎఫ్ బి ఐఎందుకని ఎంటర్ అయింది..

-గౌతమ్ అదానీని అరెస్ట్ చేస్తారా..?

టీ మీడియా, నవంబర్ 21 , ఢిల్లీ: అదానీ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు ఫైల్ అయింది. అలాంటి ఇలాంటి కేసు కాదు. చాలా సీరియస్ కేసు. ఎందుకో తెలుసా. 'లంచం' ఇచ్చారని. అయినా.. ఇక్కడ చాలా మందికి అర్థం కాని మ్యాటర్ ఏంటంటే.. 'ఇండియాలో అధికారులకు లంచం ఆఫర్ చేస్తే, అమెరికాలో కేసు ఎందుకు ఫైల్ అయింది'..? ఏకంగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్–ఎఫ్ బి ఐఎందుకని ఎంటర్ అయింది..? ఇదీ ఇంట్రస్టింగ్ క్వశ్చన్.అదానీ కంపెనీ లంచం ఇచ్చిందా ఇవ్వలేదా? ఇస్తే ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి, ఎంతెంత ఇచ్చారు? అమెరికా దగ్గర ఈ వివరాలన్నీ ఉన్నాయ్.. విత్ ప్రూఫ్స్. ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయల లంచం ఇచ్చారనే లెక్కలు ఎక్సెల్ షీట్‌లో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో, ఫోన్లలో రికార్డ్ అయ్యాయి. అవన్నీ.. అమెరికా కోర్టు ముందు ఉన్నాయి. ఆ డిటైల్స్ కూడా చెప్పుకుందాం. కాకపోతే.. ఇందాక ఓ క్వశ్చర్ రైజ్ చేశాం. 'ఇండియాలో లంచం ఇస్తే అమెరికాలో కేసు ఎందుకు' అని. దానికి చాలా ఇంట్రస్టింగ్ ఆన్సర్ ఉంది.అమెరికాలో ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ అనే ఓ చట్టం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం నుంచే ఉందనుకోండి. కాని, ఆ చట్టంలో లూప్‌హెూల్స్‌ను సరిచేస్తూ మరింత పకడబ్బందీగా తయారు చేశారు. ఆ చట్టం ప్రకారం.. 'ఏ కంపెనీ అయినా అమెరికాలో నిధులు సమీకరిద్దాం అని అనుకుంటే.. %హఅఎవ%, అప్పుల రూపంలో గానీ, బాండ్స్ ఇషఉ్య చేసి ఫండ్స్ సేకరించడం గానీ చేయాలనుకుంటే.. సదరు కంపెనీకి క్లీన్ రికార్డ్ ఉండాలి. అఫ్‌కోర్స్ అది అమెరికా కంపెనీ కాకపోయినా సరే.. కచ్చితంగా ట్రాక్ రికార్డ్ క్లీన్‌గా ఉండాల్సిందే. ప్రపంచంలో చాలా దేశాల్లో వ్యాపారం చేస్తున్నాం.. అమెరికాలోనూ వ్యాపారం చేస్తాం అంటే కుదరదు. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం.. నిజాయితీగా వ్యాపారం చేసే కంపెనీ అయి ఉండాలి. ఒకవేళ.. లంచాలు ఇచ్చి బిజినెస్ చేస్తే.. 'ఆ లంచం ఇచ్చేది అమెరికాలోనే కాకపోవచ్చు, వేరే ఎక్కడైనా కావొచ్చు'.. ఒకవేళ లంచం ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్టు తేలితే.. అమెరికాలో ప్రాసిక్యూట్ చేయొచ్చు. అదానీ విషయంలో జరిగింది ఇదే.సపోజ్ ఓ పాకిస్తాన్ కంపెనీ ఉందనుకోండి. ఆ కంపెనీ విపరీతంగా లంచాలు ఇచ్చి, అవినీతి చేసి, తన వ్యాపారాన్ని విస్తరించిందే అనుకుందాం. అలాంటి కంపెనీ గనక అమెరికాలో వ్యాపారం చేస్తే 'ఈ ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్'పై సంతకం చేయాలి. అంటే మీనింగ్.. 'మేం అవినీతి చేయలేదు, అక్రమాలకు పాల్పడలేదు, నిజాయితీగానే వ్యాపారం చేశాం' అని ఒప్పుకోవడం అన్నమాట. ఒకవేళ దానిపై సంతకం చేసి, ఎప్పుడైనా లంచాలు ఇచ్చి, అవినీతి చేశారనే ఆరోపణలు వస్తే మాత్రం అమెరికా వదిలిపెట్టదు. సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన కియా కంపెనీ గురించి కూడా చెప్పుకోవాలి. కియా మోటార్స్ అమెరికా కంపెనీ కాదు. అది దక్షిణ కొరియా కంపెనీ. ఆంధ్రప్రదేశ్‌కు కియా కంపెనీ వస్తున్నప్పుడు 'కూడా ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్' మీద సంతకం చేయాల్సిన సందర్భం వచ్చింది. 'మీకు ఏమైనా లంచాలు ఇచ్చారా, బిడ్డింగ్‌లో గానీ, మరే ఇతర సందర్భంలో గానీ అవినీతి జరిగిందా' అని ఆ చట్టం ప్రశ్నిస్తుంది. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం కియాతో ఒప్పందం చేసుకున్నప్పుడు ఈ యాక్ట్‌పై సంతకం చేసింది. ఎందుకంటే.. అక్కడ ఎలాంటి అవినీతి జరగలేదు కాబట్టి. సో, కియా అమెరికాలో వ్యాపారం చేస్తున్నందుకు, అవి ప్రొడ్యూస్ అయ్యేవి అనంతపురంలో కాబట్టి ఆ యాక్ట్‌పై సంతకం చేసింది. ఇప్పుడు అదానీపై వచ్చిన ఆరోపణలు చూద్దాం. అదానీ కంపెనీ ఇండియాలో వ్యాపారం చేస్తూ, కొందరు అధికారులకు లంచం ఇచ్చిందనేది అమెరికా కోర్ట్ ఆరోపణ. సో, ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ కింద అది చట్టవిరుద్ధం. అందుకే, ఇండియాలో లంచం ఇచ్చిందనే ఆరోపణలకు అమెరికాలో కేసు ఫైల్ అయింది గౌతమ్ అదానీపై.అదానీపై అమెరికన్ కోర్టు ఎందుకంత సీరియస్ యాక్షన్ తీసుకోవాలనుకుందో చూద్దాం. అదానీ అంటే ఒక్క కంపెనీ కాదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ, అదానీ పవర్.. ఇన్ని కంపెనీలు ఉన్నాయి. ఆ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లోని 'అదానీ గ్రీన్ ఎనర్జీ'పైనే ఈ ఆరోపణలన్నీ. ఈ అదానీ గ్రీన్ ఎనర్జీ అనే కంపెనీ బాండ్ల రూపంలో అమెరికాలో 600 మిలియన్ డాలర్ల నిధులు సేకరించాలనుకుంది. అంటే, మన కరెన్సీ ప్రకారం అటుఇటుగా 5వేల 600 కోట్ల రూపాయలు. బాండ్లు, అప్పుల రూపేణా మొత్తం 25వేల కోట్ల రూపాయల వరకు సేకరించారు. ఇంత అప్పు తీసుకుంటున్నప్పుడు.. ఆదాయం కూడా చూపించాలిగా. తన వ్యాపారం, వచ్చే ఆదాయం, అందులోని లాభాల గురించి చెప్పి మరీ నిధుల సమీకరణకు వెళ్లింది అదానీ గ్రీన్ ఎనర్జీ. తమకు అన్ని ట్యాక్సులు పోనూ.. 20 ఏళ్లలో 16వేల 800 కోట్ల రూపాయల లాభం వచ్చే సోలార్ ఎనర్జీ బిజినెస్‌పై అగ్రిమెంట్లు చేసుకున్నామని చెప్పింది. ఏకంగా 17వేల కోట్ల లాభం వచ్చే అగ్రిమెంట్స్ చూపించింది కాబట్టి.. అప్పులు ఇచ్చేందుకు, కంపెనీ బాండ్లు కొనేందుకు చాలామంది ఆసక్తి చూపారు. అమెరికన్ ఇన్వెస్టర్లతో పాటు కెనడా, ఇతర దేశాల ఇన్వెస్టర్లు కూడా నిధులు సమకూర్చిన వాళ్లలో ఉన్నారు. అయితే.. ఇక్కడే అసలు కిటుకు దాగుంది. అమెరికాలో ఇలా ఫండ్స్ సేకరించాలన్నా సరే.. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం సంతకం చేయాలి. అదానీ కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు కూడా. కాని, ఆ తరువాత తేలిందేంటంటే.. తమకు 17వేల కోట్ల రూపాయల లాభం వస్తుందని చెప్పి.. ఏవైతే అగ్రిమెంట్లు కుదుర్చున్నారో.. ఆ అగ్రిమెంట్ల వెనక లంచం వ్యవహారం జరిగిందనేది ప్రధాన ఆరోపణ. 20 ఏళ్ల పాటు లాభాలు వస్తాయని అగ్రిమెంట్లు కుదుర్చుకుని.. వాటిని అమెరికాలో చూపించి.. డబ్బులు సమీకరించారనే దానికి ప్రూఫ్స్ ఉన్నాయంటున్నారు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు. అలా అమెరికా నుంచి సమీకరించిన డబ్బులను ఇండియాలో లంచంగా ఇస్తామంటే ఎలా ఊరుకుంటామనేది యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ప్రధాన ఆరోపణ

మళ్లీ షాకిచ్చేందుకు సిద్ధమవుతున్న 'ఉల్లి'

-ఎగుమతుల ద్వారా ఆదాయం

టీ మీడియా, నవంబర్ 21 , ఢిల్లీ: గత కొన్ని వారాలుగా ఉల్లి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ధర మాత్రం తగ్గడం లేదు. చెన్నైలో కిలో రూ.100 నుంచి 110 వరకు విక్రయిస్తున్నారు. అయితే ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ దుకాణాల్లో కిలో ఉల్లిని రూ.35కు విక్రయిస్తోంది. ఇది కాకుండా ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్ల ద్వారా ఉల్లి సరఫరా చేస్తున్నారు. అయితే దీని రిటైల్ ధరపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఇక ఇదే పరిస్థితిలో మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉల్లి కిలో రూ.80 నుంచి రూ.90కి విక్రయిస్తున్నారు. ఎందుకంటే దేశంలో ఉల్లి అనేక సార్లు ఎన్నికల అంశంగా మారింది. ఈ రోజు ఉల్లి చరిత్ర, ధరల పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాన్ని తెలుసుకుందాం.

ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం

చైనా ఉల్లిని ఎక్కువగా పండిస్తున్నప్పటికీ, ఎగుమతుల్లో మాత్రం భారత్ కంటే వెనుకబడి ఉంది. 2022-23లో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉల్లిని ఎగుమతి చేసింది. భారతదేశం దాదాపు 2.5 మిలియన్ టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది. తరువాత భారతదేశం బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, మలేషియా, శ్రీలంక మరియు ఇండోనేషియాకు పెద్ద మొత్తంలో ఉల్లిపాయలను ఎగుమతి చేసింది. ఇదిలా ఉండగా, 2024-25లో జూలై 31 వరకు భారతదేశం 2.60 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది. దీంతో భారీగా ఆదాయం వచ్చింది. గత మూడేళ్ల గణాంకాలను పరిశీలిస్తే, ఉల్లి ఎగుమతుల ద్వారా భారతదేశం 2021-22లో రూ.3,326.99 కోట్లు, 2022-23లో రూ.4,525.91 కోట్లు, 2023-24లో రూ.3,513.22 కోట్లు ఆర్జించింది.

ఉల్లిని పండించే రాష్ట్రాలు ఏమిటి?

భారతదేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఉల్లిని సాగు చేస్తారు. ఇది రబీ, ఖరీఫ్ సీజన్లలో సంవత్సరానికి రెండుసార్లు సాగు అవుతోంది. దీని మొత్తం విస్తీర్ణం దాదాపు 20 లక్షల హెక్టార్లు. 2023-24లో దేశంలో ఉల్లి ఉత్పత్తి 242 లక్షల టన్నులు. అయితే ఇది గతేడాది కంటే 20% తక్కువ.మహారాష్ట్ర రైతులు ఉల్లిని విరివిగా పండిస్తారు. ఇక్కడ లక్ష హెక్టార్లకు పైగా ఉల్లి సాగవుతోంది. నాసిక్, అహ్మద్ నగర్, సతారా, పూణే, షోలాపూర్, జల్గావ్, తులే జిల్లాల్లో రైతులు పెద్ద మొత్తంలో ఉల్లిని పండిస్తారు.

ఉత్పత్తి గణాంకాలు:

ఉల్లి ఉత్పత్తిలో 43 శాతం మహారాష్ట్ర ఒక్కటే. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ నాసిక్ జిల్లాలోని లాసల్‌గావ్‌లో ఉంది. ఈ మార్కెట్‌లో ప్రతిరోజూ భారీ ట్రక్కుల ఉల్లిపాయలు వేలం వేస్తారు. దీని విలువ సుమారు రూ.750 కోట్లు. మహారాష్ట్ర తర్వాత ఉల్లిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం కర్ణాటక. దేశంలోని మొత్తం ఉల్లి ఉత్పత్తిలో ఇది 16 శాతం. దీని తర్వాత గుజరాత్ వస్తుంది.ఉల్లి ధరలు ఎందుకు తగ్గడం లేదు? ప్రతి సంవత్సరం రుతుపవనాల కారణంగా ఉల్లి ధర పెరుగుతుంది. ఎందుకంటే వర్షం కారణంగా మార్కెట్లలో ఉల్లి సరఫరా నిలిచిపోయింది. ఈ కారణంగా, డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసం ధర పెరుగుదలకు దారితీస్తుంది. అయితే ఈ ఏడాది ఉల్లి ధర చాలా కాలంగా పెరుగుతున్నా తగ్గే సూచనలు కనిపించడం లేదు. అదే సమయంలో ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా ఉల్లి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని నిపుణులు చెబుతున్నారు. అలాగే వర్షాభావంతో కోత ఆలస్యం కావడంతో ఉల్లి మార్కెట్‌కు సకాలంలో చేరలేదు. ఇదే ధరల పెరుగుదలకు కారణం. రానున్న రోజుల్లో ఉల్లి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

ధ్వజస్తంభ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ రెడ్డి

టీ మీడియా,నవంబర్ 21, ఆత్మకూర్ :

ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామంలో ధ్వజస్తంభ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి విచ్చేశారు. గ్రామస్తులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కంబలపురం రాము బిజెపి వనపర్తి జిల్లా నాయకులు బోరెల్లి రాము నరేందర్ గౌడ్, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్, మనోహర్ గౌడ్, విజయ్,నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

తిరుమల క్షేత్రం కోసం

ఆధ్యాత్మిక ప్రణాళిక వ్యవస్థ

-టీటీడీ ఈఓ శ్యామలరావు

టీ మీడియా, నవంబర్ 21 ,తిరుపతి : తిరుమల దివ్య క్షేత్ర పవిత్రతను పరిరక్షించే కోణంలో ఆధ్యాత్మికతను ప్రతిబింబించే సమగ్ర ప్రణాళిక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కార్యనిర్వహణాధికారి శ్యామల రావు ప్రకటించారు. గురువారం సాయంత్రం స్థానిక టీటీడీ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ వ్యవస్థ అయిదేళ్ల క్రితం నాటి తిరుమల అభివృద్ధి ప్రణాళిక ప్రతిపాదనకు ఆధునిక రూపంలో ఉంటుందని చెప్పారు. తిరుమల విషయంలో తొలి నుంచి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన తరువాత పర్యవేక్షించే విధానం కొరతగా ఉందని గుర్తించామన్నారు. అందుకే నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో కొన్ని నిర్మాణాలు జరిగేందుకు వీలు కలిగినట్టు స్పష్టమైందన్నారు.మరోవైపు భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా నిర్మాణాత్మకమైన ప్రణాళిక లేకుండా పోయిందన్నారు. 2019లో తిరుపతి అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా చేసిన ప్రయత్నంలో లీ అసోసియేట్ అనే ప్రైవేట్ కన్సల్టెన్సీ ద్వారా తిరుమల కోసం ఒక మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కృషి జరిగిందన్నారు. అయితే ఆ ప్లాన్ గురించి సరైన సమాచారం లేకపోవడంతో ఆనాటి కన్సల్టెన్సీ వారితో సంప్రదించి కొన్ని వివరాలను సేకరించినట్టు తెలిపారు. అందులో చాలావరకు 2017నాటి పరిస్థితులు ప్రతిబింబించే విధంగానే అంశాలు ఉన్నాయన్నారు. కనుక ఆ ప్లాన్ కు ఇప్పటి పరిస్థితికి, వచ్చే 25ఏళ్ల అవసరాలకు తగినవిధంగా ఆధునీకరించి పునర్నిర్మించాలని ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించిందని తెలిపారు.ఆ నిర్ణయానికి అనుగుణంగా తిరుమల క్షేత్రాన్ని ఆధ్యాత్మికత కోణంలో భావి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకోసం సంబంధిత రంగంలో నిపుణులైన ఒక సీనియర్ అధికారిని ఎంపిక చేశామని ఆయన ఆధ్వర్యంలో అర్